ఆఫీసులో గోడ గడియారం "టంగ్" మని గంట కొట్టింది ! అటెండెన్సు రిజిస్టరులో సంతకం పెడుతూ గడియారం వేపు చూసేడు చెలపతి. గుండె ఝల్లుమంది. అరగంట లేటుగా వచ్చేడు తను.



డిరంటు ఫైట్

ఓలేటి శ్రీనివాసభాను

పుట్టింటికి భార్య వెళ్లడంనేత పూటంతో సారి చేతులు కాల్చుకోవలసి వస్తోంది. అలవాటు లేని అవపోసన పడితే ఇదేదో జరిగినట్టుంది తన పని. ఆదరా బాదరగా గింజలు విసట్ట్ పోసి. బంగాళా దుంపల వేపుడుతో కూర అయిందనిపించి, ఉప్మాలా తయారైన అన్నాన్ని అడుతుంబడతూ దిగమింగి, విశాఖ వన్‌లో సిటీబస్సు పట్టుకుని దొండపర్తిలో దిగేసరికి, ఇంకేవుంది ? అరగంట లేటయింది.

చెలపతి బస్సుదిగి పరుగు పరుగున ఆఫీసు మెట్లెక్కి హాల్లోకిరాగానే వాతావరణం ముడుచుకున్న గొంగళి పురుగులా వుంది. టైపిస్ట్ "టక టకలు"తప్ప మరో శబ్దం లేదక్కడ ఉద్యోగపక్షులు మెడలు సాచి అతని వేపే చూస్తున్నాయి ఆ చూపులు "ఒరే చెలపతీనీకు చీవాట్లు ఖాయంరా" అన్నట్టున్నాయి.

బాస్ అసలేకొత్తవాడు హైదరాబాద్ హెడ్డాఫీసు నుండి ఈమధ్యనే బదిలీ అయి వచ్చేడు. కదిలితే "కబడ్దార్" అనేరకం. అయిదు నిమిషాలు లేటుగా వస్తే చాలు సెక్షన్ ఇన్‌ఛార్జిలను సైతం సలక్షణంగా ఛార్జి చేసి, అనర్గళంగా ఆంజనేయ దండకం వల్లించినట్లు చీవాట్లేస్తాడు

"బ్ర్ర్" మంటూ బాస్ రూమ్ దగ్గర బజర్ అరిచింది. అంతసేపూ పిధి ద్వారాన్ని అనుకుని తాపీగా చుట్ట కాలుస్తున్న అప్పన్న, సగంకాల్చిన చుట్టని ఆర్పి కిటికీ పాదిగట్టున దాచిపెట్టి అయ్యగారి రూమ్‌లోకి వెళ్లేడు.

చెలపతి గుండె ఓసారి ఆగి మళ్లీ వేగంగా కొట్టుకుంది.

"అప్పుడు. లోనికి పిలుస్తాడు. రెండో పూటకీ రేపు ఉదయానికీ కూడా సరిపోయేలా కడుపునిండా చీవాట్లు పెడతాడు" అనుకుని, నాలుగు లంఖణాలు చేసిన వాడిలా డీలా పడిపోయేడు.

"పెద్దాయన రూమ్‌వేపే అలా చూస్తూ మీనమేషాలు లెక్కెట్టకయ్యా, నీపని కానీ" అన్నాడు గ్రేడ్ వన్ రామ్మూర్తి.

రాబోయే పరిణామాలు ఎదుర్కోడానికి మానసికంగా సిద్దపడుతున్నాడు చెలపతి. అలా సిద్దపడుతూ, నిన్న సాయంత్రం మొదలు పెట్టి సగం దాకా పూర్తి చేసిన స్టేట్‌మెంట్‌ని బయటకుతీసేడు. ఎదురుగా వున్న ఏడుకొండల వాడి పటానికి దండం పెట్టి, చిత్తుకాయితమ్మీద 'శ్రీ...' అని రాసేడో లేదో అప్పన్న రానే వచ్చాడు. వస్తూనే "అయ్యగారు రమ్మంటున్నారు" అని చెప్పి సీరియస్‌గా చుట్టని తిరిగి వెలిగించాడు.

అగ్గిరావుడు పిలుస్తున్నాడనగానే టకోరామేశానికే అనుకున్నాడు చెలపతి. ప్రాణాలు పైకి ఎగిరిపోయి వెంటిలేటర్ ఊచల్లో పట్టుకుని ఫల్టీలు కొడుతున్నాయి.

"మరేం భయం లేదు. ఎదురు జవాబు చెప్పకుండా తిడితే నిన్ను కాదని ఊరుకో. మరీ జాలిపడితే క్షమించండి సార్ అనేసి చెవులు మూసుకో" అని సలహా ఇచ్చేడు రామ్మూర్తి.

"అవునవును" అన్నాడు కృష్ణారావు, సూర్యనారాయణ విసిరిన అగ్గిపెట్టె అందుకుంటూ.

ఆ సలహా విన్న టైపిస్టు ఫిలోమిన పిసరంత కొంగు నోటి కడ్డం పెట్టుకుని "కిసుక్కు"మని నవ్వింది.

వెనక నుండి పది మంది నెట్టితే సారె గదిలోకి అడుగు పెట్టిన పెళ్లికూతురులా, అష్టవంకర్లు తిరిగిపోతూ చెలపతి అగ్గిరావుడి గదిలోకి దూరేడు.

బాస్ రివాల్వింగ్ ఛైర్‌లో వెనక్కి తిరిగి కూర్చున్నాడు చలపతి వచ్చిన అలికిడి గ్రహించలేదు రేక్‌లో ఏదో కాయితం కోసం వెదుకుతున్నాడు.

"కొంపదీసి మెమో ఫారాల కోసం కాదు కద !" అనుకున్నాడు చెలపతి.

కొద్దిక్షణాల పాటు అలా నిలబడి, ఇకతన రాకను తెలియజెయ్యాలనుకుని, దమ్మునీ ధైర్యాన్నీ కూడ గట్టుకుని "గుడ్‌మార్నింగ్ సర్" అన్నాడు. ఫర్వాలేదు తన మాటలు తన మట్టుకు స్పష్టంగానే వినిపిస్తున్నాయి. నాలుక మీద తడి కూడా ఆరిపోలేదు.

చెలపతి గొంతు విన్న బాస్, "గుడ్ మార్నింగ్ మిస్టర్ చెలపతి" అన్నాడు గిర్రున ఇటువేపు తిరుగుతూ.

"ఎక్స్‌క్యూజ్ మి సర్ అరగంట లేటయ్యేను" అనబోయి ముందు తనే కమిట్ కావడం మంచిదికాదని ఆలోచించి,

"పిలిచారట సార్" అన్నాడు.

"అం నోయ్ టేక్ యువర్ సీట్' అని సైగ చేసేడు బాస్ వింటి బంగాలా అంటి

కను బొమ్మలు పైకి ఎగరేస్తూ.

"హా— ఇక ప్రయివేటు క్లాసు పెడ తాడా బాబూ!" అనుకుని, అరడజను కేప్స్యూల్స్- అంగుళంన్నర పొడుగుని, ఒకేసారి మింగినట్లు పెద్ద గుటక వేసి మిడిగుడ్లు పెట్టుకుని కూర్చున్నాడు.

టేబిల్ మీద సన్ మైకాలో సీలింగ్ ఫేన్ రెక్కల నీడ తెగ్గోసిన బాతు రెక్కల్లా కొట్టుకుంటోంది.

ఎడం చేత్తో పేపర్ వెయిట్‌ని పట్టుకుని గుండ్రంగా తిప్పుతూ, కుడిచేతి మునివేళ్ళని కుర్చీ హేండిల్ మీద రాటిస్తూ,

"నువ్వు కథలు గట్రా రాస్తావట!" అని చాలా కేజువల్‌గా అడిగేడు. కాని, భయంతో చచ్చి సగమైపోయిన చెలపతికి "నువ్వీ మధ్య ఖూనీలు గట్రా చేస్తున్నావట!" అని అడిగినట్లనిపించింది. ఏం చెప్పాలో తోచలేదు.

"లేదు సార్" అంటే "అబద్ధం చెబుతున్నావు నువ్వు" అని అగ్గి రుద్రుడై పోతాడో, "అవున్సార్" అని చెబితే "అపరాధం చేస్తున్నావు సుమీ" అని సంజాయిషీ అడుగుతాడో అని తడబడ్డాడు

నిజం చెప్పకపోతే మనసు ఒప్పుకోదు; అబద్ధం చెప్పడానికి నోరు రావటం లేదు. అయినా ఒకటా రెండా? ఆరు డజన్ల కథలు, పావు డజను నవలలు రాసేడు- అదీ కలం పేరుతోనో, పెళ్ళాం పేరుతోనో కాదు; తన పూర్తి పేరుతోనే. అందుచేత తటపటాయింపులకు స్వస్తి చెప్పి,

"ఏదో అప్పుడప్పుడు రాస్తూ వుంటాను సార్" అన్నాడు. "అపరాధాలు అప్పుడప్పుడు మాత్రమే చేస్తాను" అన్నట్లుగా!

"వెరీ గుడ్" అని చిన్న పాజ్ తీసుకుని, "ఇప్పుడూ పత్రికల్లో కథలూ అవీ చూడ్డమే తప్ప, ఆ కథలు రాసిన వాళ్ళని ఇంతవరకూ చూడనే లేదోయ్. అఫ్ కోర్సు నేను చూసిన పత్రికలు చదివిన కథలు చాలా తక్కువే ననుకో. ఒకటి అరా చది వుంటానేమో. అసాంతరా చదివేనంటే..." అని ఏదో చెబుతుండగా, హైద్రాబాద్ నుండి ట్రంక్ కాల్ వచ్చింది. దానిని అందుకుంటూ,

"సాయంత్రం వీలుంటే మా యింటికి రావయ్యా" అన్నాడు బాస్.

* * *

అర్జంటు ఫైల్

సాయంత్రం నాలుగున్నర యింది.

రోజూ ఆఫీసు నుండి నేరుగా ఇంటికి పోయి కుంపటి రాజేసుకునే చెలపతి ఈ పూటకి హోటల్‌కి పోవాలని నిశ్చయించుకున్నాడు.

ఫైళ్ళ గుట్టలు దాటి సిటీ బస్సు పట్టుకుని తొందరగా యింటికి చేరుకున్నాడు. అయిదున్నర అయేసరికి నీట్‌గా తయారయి రీడింగ్ రూమ్ దగ్గర మూడో

కర్తవ్యం వైకల్పికం

తలకు మించిన ఖర్చులు
తప్పనిసరి అవసరాలు
అప్పుడు అప్పులే శరణ్యం
ఆ తిప్పల నుండి విముక్తి శూన్యం!

ఇలా వ్యధలతో జీవన గమనం
బాధల వలయంలో గతుకుల పయనం
ఏం చుకో మరి? అవి సింపతీలేని వెతలు!
అవే నేటి మన సినిమా కథలు!

నేడు నైతిక పతనం కూడా
బ్రతుకు బాటలో ఓ సాధనం!
ఈ తుచ్ఛపు బ్రతుకెవరికి ఉద్ధరింపు?
కనుక వ్యక్తిత్వం తాకట్టు!
కర్తవ్యం బ్రాకెట్టు!

కినుక ఎందుకు?
మన పవిత్ర ధరిత్రి చరిత్రకిది
మాయని మచ్చ మాత్రమే కాదు,
స్వచ్ఛమైన కీర్తికి కళంకం!

— వొర్రా పాండురంగశాస్త్రి.

నెంబరు సిటీబస్సు పట్టుకున్నాడు. అతని చేతిలో కొత్తగా అచ్చయిన తన నవల కాపీ వుంది దాని లోపల పేజీలో "అభినందనలతో— చెలపతి" అని బాపు ఫక్కీలో రాసేడు. రీడింగ్ రూమ్ నుండి వాల్టేర్ అప్ లేండ్స్ చేరుకుని అయ్యగారి బంగ్లా ముందు వాలేసరికి ఆరు గంటలయింది.

సాయంత్రం వేళ సముద్రుడి గాలికోసం ఆరుబయట కుర్చీలో కూర్చున్నాడు దొర. పక్కన మరో కుర్చీలో ఓ అందమైన అమ్మాయి కూర్చొని వుంది. మరుగ్గా చూస్తున్న ఆ అమ్మాయికి ఇరవయ్యేళ్ళుండొచ్చు. తీరిగ్గా కూర్చుని సిగరెట్టు తాగుతున్న బాస్ చెలపతిని చూసి, టీపాయ్‌కి దన్నుపెట్టిన కాళ్ళని వెనక్కి లాగి కళ్ళతో నవ్వేడు. అప్పన్న చేత మరో కుర్చీ వేయించేడు. చెలపతి కూర్చున్నాక తన ప్రక్కన కూర్చున్న అమ్మాయిని అతనికి పరిచయం చేసేడు.

ఆమె తన ఏకైక సంతానమని, పేరు సుహాసిని అని, హైదరాబాద్‌లో బి. ఏ. పరీక్షలు రాసి మొన్ననే వచ్చిందని చెప్పేడు.

"నమస్తే" అన్నాడు చెలపతి. అని లిప్తపాటు కూడా కాలేదు.

"మీ గురించి డాడీ కన్నా నాకే ముందుగా తెలుసు" అంది సుహాసిని. "ఎలా తెలుసు?" అని చెలపతి అడగవలసిన అవసరం లేకుండానే,

"ఐ మీన్ మీరు రాసిన కథల ద్వారా మీ పేరు తెలుసు. పత్రికల్లో సాధారణంగా మీ కథలు మిస్ అవను; ఆల్మోస్ట్ అన్నీ చదివేవుంటాను" అంది సుహాసిని గలగలమంటూ.

"థాంక్యూ" అన్నాడు చెలపతి నమ్రతగా.

"మొన్న ఉగాది పోటీలో మీ నవలకి సెకెండ్ ప్రయిజు వచ్చిందిగా. పత్రికలో మీ ఫోటో, పరిచయం చూసి మా డాడీ ఆఫీసులోనే మీరూ పని చేస్తున్నారని తెలిసింది. రియలీ ఆయామ్ ఏస్టానిష్డ్..." అంది సుహాసిని.

"అంతేనయ్యా—అక్కడనుండి వచ్చింది మొదలు నిన్ను పరిచయం చెయ్యమని రోజూ ఒకటే చెప్పడం — ఎప్పటి కప్పుడు నీతో చెబుదామనుకుంటూనే మరిచిపోతున్నాను. ఫర్ దట్ ఐ హేవ్ బీన్ బేంగ్డ్ లైక్ ఎనీ థింగ్" అన్నాడు బాస్ నవ్వుతూ.

అప్పన్న ట్రేలో పెట్టి మూడు గ్లాసుల జ్యూస్ తెచ్చేడు. చెలపతి తీసుకోడానికి సందేహించినా సుహాసిని బలవంతమ్మీద తీసుకున్నాడు. ఫ్రిజ్‌లోంచి తెచ్చినట్లున్నాడు జ్యూస్: చాలా చల్లగా వుంది.

గ్లాసుని ముఖానికి అడ్డం పెట్టుకుని తాపీగా సిప్ చేస్తున్న డాడీ కళ్ళల్లోకి ఓరగా చూసుకుని సూటిగా చూపింది సుహాసిని. పెద్ద పెద్ద పొజిషన్‌లోవున్న కుటుంబాల్లో వ్యక్తులు కళ్ళతో మాట్లాడుకుంటారని చెలపతికి తెలిసినా సుహాసిని చూపులకు

అర్థం మాత్రం అతనికి తెలియలేదు. కూతురి గాథలు అర్థం చేసుకున్న బాస్ చెలపతిని చూసి,

"చెలపతీ! మా అమ్మాయి కూడా కథలూ అవీ రాస్తుందయ్యా" అన్నాడు.

"అలాగా సార్. ఏ పేరుతో రాస్తూంటారు?" అని అడిగేడు చెలపతి.

"సుహాసిని అన్న పేరుతోనే" అంది.

అర్జంటు ఫైల్

"ఏ సి" అని ఓ క్షణం ఆగి, ఆ పేరు తనకి ఏ పత్రికలో తగిలింది చెప్మా అని ఆలోచనలో పడ్డ చెలపతితో,

"మా కాలేజీ మేగజైన్స్‌లో రాసేవాండి" అంది.

ఆమె కాలేజీ మేగజైన్లు తను చదవక పోవడంలో తన తప్పేమాత్రమూ లేదని గ్రహించి "అమ్మయ్యా" అనుకున్నాడు చెలపతి.

"వైట్ ఏ మినిట్" అని ఇంట్లోకెళ్ళింది సుహాసిని. తిరిగి వస్తూనే వరండాలో లైటు వెయ్యమని అప్పన్నకి పురమాయించి ఓ మాదిరి లావుగల ఫైలుని తెచ్చి టీపాయ్ మీద పెట్టింది.

ఆ బరువుకి టీపాయ్ సన్నగా మూలిగింది.

చీకటి విసిరిన వలకి అప్పుడే సూర్యుడు దొరికి పోతున్నాడు.

* * *

సుహాసిని ఇచ్చిన ఫైలుని చంకలో పెట్టుకుని, కొన్నిస్ కేఫ్‌లో టిఫిన్ చేసి, చెలపతి కొంపకి చేరుకునేసరికి రాత్రి తొమ్మిదిన్నరయింది.

"ఈ కథలు చదివి అభిప్రాయాలు చెప్పాలట; ఇదెక్కడి హోమ్ వర్క్‌రా చిట్టి తండ్రీ!" అని ఓ నిట్టూర్పు వదిలేడు. ఫైలు తెరచే ఓపికలేక అల్మారాలో దాచి పెట్టి, బిస్తరి పట్టుకుని డాబా ఎక్కి పోయేడు.

మర్నాడు సుహాసిని కథల గురించి బాస్ అడిగితే రెండు మూడు రోజుల్లో చదివి చెప్తా నన్నాడు.

వారం రోజులు గడిచేయి. బాస్ ఆ ఊసెత్త లేదు; "ఫర్వాలేదు" అనుకున్నాడు.

మరో వారం గడిచింది. "మరిచి పోయుంటాడు మరి పూచీ లేదు" అనుకున్నాడు.

ఇంతలో హెడ్డాఫీసు పనిమీద బాస్ హైదరాబాద్ వెళ్ళేడు. "ఇంకేం? పీడ విరగడయింది. మరో వారం రోజులు హాయి హాయి" అని ధీమా పడ్డాడు.

అలా ధీమా పడిన సాయంకాలం జగదంబాలో ఇంగ్లీషు బొమ్మ చూద్దామని బయల్దేరిన చెలపతి అక్కడ సరిగ్గా అవిరి పోయేడు.

గేటు దగ్గర సుహాసినికి దొరికి పోయేడు.

* * *

రాత్రి సినిమా నుండి వచ్చేక, కళ్ళనిండా ముంచుకొస్తున్న కమ్మటి నిద్రని టీ చుక్కలతో హతమార్చి, అలమరాలో ఫైలు బయటకు తీసేడు. తాపీగా ఒక్కొక్క కాయితం తిరగేసేడు. కవితలు, మినీకథలు, ఓ మాదిరి కథలు మొదలుకొని అయిదువారా

75 సం.గా అఖండ ఖ్యాతి గాంచిన...
నారసింహాలేహ్యం
రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్
అన్ని రకములైన (ముఖ్యముగా పురుషుల) బలహీనతలను పోగొట్టి.. రక్తవృద్ధిని.. పుష్టిని కలిగించు వాజీకరము
* 1 డబ్బా రూ. 8-25. పోస్టేజి అదనం!
పి.శి.వి. అండ్ కో
పెరిదేపి-523273 * ప్రకాశం జిల్లా.
క్యాటలాగు ఉచితం! కోరిన వారికి ఏజెన్సీలు ఇవ్వబడును!
SUVARNA sachi

పాస్ కండి!
పోస్టల్ కోచింగు ద్వారా
8వ తరగతి పాసైనవారు ఇంటర్ ఫైనల్ 1980 పరీక్షలకు అర్హులు. 1976 లో S.S.C. లేదా 1977లో Inter పాసైనవారు B.A./B.com Final 1980 పరీక్షలకు అర్హులు. డిగ్రీ పాసైన వారు B. Ed./M.A. Final పరీక్షలకు అర్హులు. ప్రవేశాలకు ఆఖరు తేది 10-8-79. ప్రతి ప్రాస్పెక్టస్‌కు రూ. 5/- M.O. చేయండి.
Usha Evening College (Regd.)
Opp Andhra Bank
Bakaram Road, Musheerabad,
HYDERABAD-48
(H O.: T. nagar, MADRAS-17)

మీ జుట్టుని నల్లగా యౌవ్వనంగా ఉంచండి



వసమోల్ జుట్టుని మృదువుగా, సహజంగా వుండు రంగుకి మారుస్తుంది.

వసమోల్

లకు సరిపోయే ఏభై పేజీల కథల దాకా వున్నాయి.

మతి చెడిన వాడి మాటల్లా మహ ఘోరంగ ఉంది దస్తూరీ!

వాటిని చదవడానికి దశలవారీ పథకం వేసుకుని పదిహేను రోజుల్లో పూర్తిచేసేడు. ఒక్కొక్క దశ పూర్తయిన వెంటనే సుహాసినిని కలుసుకుని చర్చించేవాడు. ఆ చర్చల్లో బాస్ కూడా తల దూర్చి చిలవలు పలవలు చేర్చేవాడు.

ఆ కథల్లో కన్నీళ్ళు దోసిళ్ళతో. తప్పు బొట్లు బొట్లుగా ఎక్కడా కారలేదు. త్యాగాలకీ, తెగతెంపులకి అదుపు, పొదుపు ఆపలేలేదు. అందుచేత చెలపతి చాలా కథల్ని కాస్త నిర్మొహమాటంగా పక్కకి పెట్టి ఓ మాదిరిగా వున్న వాటికి మలుపులు మార్చి తిరిగి రాయించేడు.

"వీటిని పత్రికలకి పంపిస్తే ఎలా వుంటుందంటారు?" అనడిగింది సుహాసిని.

"బాగానే వుంటుంది" అన్నాడు చెలపతి.

"చెలపతి నీ దస్తూరీ ముత్యాలకోవలా వుంటుందోయ్ ... నువ్వు రాసి పంపితే తిరుగుండదు వాటికి..." అన్నాడు బాస్.

తనకి కుదిరైన దస్తూరి అభినందుకు కుష్టితుడయ్యేడు చెలపతి. సుహాసిని చేతిరాత కన్నా ఘోరమైనది తన నొసటి రాతేనని బాధపడి, ఆమె రాసిన కథల్ని ఫెయిర్ చేసి పత్రికలకు పంపించేడు. అందమైన దస్తూరి వల్ల తనకు కలిగిన అనర్థాలు చూసేక "అందము దుఃఖ హేతువు" అన్న ఆర్యోక్తికి అర్థం తెలుసుకున్నాడు.

ఈ చాకిరీ తట్టని కొత్తగా నెత్తిమీద పెట్టుకున్నాక— ఓ వేపు తన రచనా వ్యాసంగాన్ని మూటకట్టి అటకమీద పెట్టేడు. మరోవేపు కార్యాలయ పక్షులు "డాక్ రేట్ ఇన్ కాకాజీ" అని, "సుహాసిని పి. ఏ." అని కూతలు మొదలు పెట్టేరు.

ఇలా చెలపతి దారుణమైన చిత్రహింసల పాలౌతున్న సమయంలో సుహాసినికి అనుకోకుండా పెళ్ళి సంబంధం కుదిరింది. వరుడు బొంబాయిలో ఎకౌంట్స్ ఆఫీసరు. పెళ్ళి దివ్యంగా జరిగింది.

అన్నీ బావున్నాయనేసరికి అసలు కథ అడ్డం తిరిగింది. సుహాసిని అత్తవారింటికి వెళ్ళేనాటికి ఆమె రాసిన కథలు పుట్టింటికి తిరిగొచ్చేయి. భర్తతో బొంబాయి వెళ్తున్న ఆనందం సుహాసినితో ఫే డౌట్ అయిపోయింది.

ఓదార్చేడు చెలపతి. పెద్దవాళ్ల కథలు సైతం మొదట్లో పెద్ద మొత్తాల్లో తిరిగొచ్చినవే అని ధైర్యం చెప్పేడు. తిరిగొచ్చిన వాటిని తిరిగి మళ్ళీ పత్రికలకు పంపమని సలహా ఇచ్చేడు.

అమ్మాయి అత్తవారింటికి వెళ్ళింది.

రెణ్ణెల్ల తరువాత గాలి పీల్చుకున్నాడు చెలపతి.

కూతుర్ని బొంబాయిలో దింపెట్టి తిరిగి వచ్చేడు బాస్.

తిరిగి వచ్చిన వారం రోజుల తరువాత ఓ రోజు మధ్యాహ్నం చెలపతికి కబురు పెట్టేడు.

కబురు పెట్టి, "ఏమోయ్ చెలపతీ సుహాసిని లేదనా బొత్తిగా రావడం మానేసావ్" అనడిగేడు.

చెలపతికి బాస్ గదిలో ఏదో మార్పు కనిపించింది. టేబిల్ నిండా నానారకాల పత్రికలు గుట్టలుగా పేరుకుపోయున్నాయి.

అర్థమైంది చెలపతికి.

ఆఫీసు కాయితాల మీద సంతకాలు పెట్టకుండా, అర్జెంట్ ఫైళ్ళని సైతం బాస్ ఎందుకు నెగ్లెక్ట్ చేస్తున్నాడో బాగా అర్థమైంది.

"ఏమిటలా చూస్తున్నావ్? పత్రికల గురించా! పుత్రిక అత్తారింటికెళ్తూ నాకు పత్రికలు అలవాటు చేసి మరీ వెళ్ళిందనుకో" అని నవ్వుతూ సొరుగులోంచి ఓ ఫైలు తీసేడు.

"... మరేంలేదు. నాలుగు రకాలు చదివేక నాకూ రాయాలనిపించింది. ఓరెండు రాసేను. చదివి, సరిచూసి, ఫెయిర్ చేసి పెడుదూ..."

ఆ తర్వాత మాటలు మరి వినిపించలేదు చెలపతికి.

రివాల్వింగ్ ఛైర్‌లో బాస్ ఎక్కుపెట్టిన రివాల్వర్‌లా కనిపించేడు.

ఊబిలో కూరుకుపోయిన లేగదూడలా తన్నుకుంటోంది మనసు.

హఠాత్ పరిణామానికి మొద్దుబారింది మెదడు.

కాళ్ళకీ, మెడకి తాళ్ళు కట్టి ఎవరో బలంగా అటూ ఇటూ సాగదీస్తున్నట్లనిపించింది.

అచేతనలో కూడా అతని చేతులు ముందుకు సాగేయి.

ఆ చేతుల్లో గుదిబండలాటి బరువైన కథల ఫైలు!

ఫైలు మీద "అర్జెంట్" అని హెచ్చరిస్తూ ఎర్రటి అక్షరాలు!!